## మంత్రికి వినతి

మహబూబ్‌నగర్‌అర్బన్, అక్టోబర్ 5 : జిల్లా కేంద్రంలోని పిల్లలమర్రి రోడ్డులో ఉన్న కాటన్‌మిల్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో విశాలమైన మండపం నిర్మించాలని మాజీ కౌన్సిలర్ ఆంజనేయులు మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఈమేరకు విజ్ఞప్తి చేశారు. మండప నిర్మాణం అద్భుతంగా చేపడతామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వెంకట్రాములు, అనిల్‌కుమార్, రంజిత్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన బీఎస్పీ నాయకుడు



బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న పిడుగు సుధాకర్

నవాబ్‌పేట, అక్టోబర్ 5 : మండలంలోని పోమాల గ్రామానికి చెందిన బీఎస్పీ మాజీ మండలాధ్యక్షుడు పిడుగు సుధాకర్ గురువారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పిడుగు సుధాకర్ గతంలో బీఎస్పీలో మండలాధ్యక్షుడిగా పని చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ చేరుతున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో నాయకులు అభిమన్యురెడ్డి, లక్ష్మణ్‌నాయక్, శ్రీనివాసరావు, ఎంపీటీసీ ఊర్మిళాదేవి పాల్గొన్నారు.

## కేసీఆర్ స్పోర్ట్ ్సకిట్లు అందజేత



భూత్పూర్‌లో కేసీఆర్ స్పోర్ట్ ్సకిట్లను అందజేస్తున్న ఎంపీపీ, చైర్మన్

భూత్పూర్, అక్టోబర్ 5 : సీఎం కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను గురువారం ఆయాగ్రామాల ప్రజాప్రతినిధులు అందజేశారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ సత్తూరు బస్వరాజ్‌గౌడ్  మండలంలోని 14 గ్రామ పంచాయతీలకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ద్వారా వచ్చిన స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంతోపాటు అన్ని రంగాల్లో ప్రోత్సాహిస్తుందని, తెలంగాణలో ప్రతిభ ఉన్న వారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నరేశ్‌గౌడ్, ఎంపీడీవో మున్నీ, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నారాయణగౌడ్, మురళీదర్‌గౌడ్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

## నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

- హాజరుకానున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నవాబ్‌పేట, అక్టోబర్ 5 : మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేపడుతారని ఎంపీపీ అనంతయ్య, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మాడెమోని నర్సింహులు పేర్కొన్నారు. మధ్యాహ్నం 2గంటలకు ఇప్పటూర్‌లో మన ఊరు– మనబడి ప్రారంభోత్సవం, మన ఊరు– మన దవాఖాన ప్రారంభం, ఎస్సీ కమ్యూనిటీ హాలు, గంగపుత్ర మీటింగ్ హాలు ప్రారంభోత్సవం, సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం, మధ్యాహ్నం 3గంటలకు చెన్నారెడ్డిపల్లిలో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం, మధ్యాహ్నం 3:30గంటలకు రుక్కంపల్లిలో బీసీ కమ్యూనిటీ హాలు శంకుస్థాపన, సాయంత్రం 4గంటలకు యన్మన్‌గండ్ల బీటీ రోడ్డు నుంచి హన్మసానిపల్లి రోడ్డు వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, యన్మన్‌గండ్లలో సీసీరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన, సాయంత్రం 4:30గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో గ్రామీణ క్రీడాప్రాంగణాలకు మంజూరైన స్పోర్ట్స్ కిట్ల పంపిణీ, మహిళా సమాఖ్య భవనం ప్రారంభం, యువజన సంఘం భవనం ప్రారంభం, సాయంత్రం 5గంటలకు లోకిరేవులో ఎస్సీ కమ్యూనిటీ హాలు యాదవ భవనాలకు శంకుస్థాపన, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన, సాయంత్రం 5:30 గంటలకు కిషన్‌గూడ గ్రామం నుంచి గుబ్బడిగుచ్చతండా వరకు బీటీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన, నూతన జీపీ భవన నిర్మాణానికి శంకుస్థాపన, మహిళా సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన, సాయంత్రం 6గంటలకు అమ్మాపూర్‌లో బీరప్ప ఆలయ కమిటీ హాల్‌కు శంకుస్థాపన, సాయంత్రం 6:30గంటలకు జంగమయ్యపల్లి గేట్ నుంచి గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, 7గంటలకు కొల్లూరులో బీసీ కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన, తిమ్మయ్యపల్లిలో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన, 7:30గంటలకు పుట్టోనిపల్లితండాలో బీటీ రోడ్డు ప్రారంభోత్సవాలు చేస్తారని వివరించారు.

# ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు సన్మానం



దేవరకద్ర : అరుణను అభినందిస్తున్న ఎమ్మెల్యే ఆల



మహబూబ్‌నగర్ : అభ్యర్థులను అభినందిస్తున్న కౌన్సిలర్

దేవరకద్ర, అక్టోబర్ 5 : మండలంలోని గూరకొండ గ్రామానికి చెందిన కుర్వ అరుణ ఇటీవల ప్రభుత్వం కానిస్టేబుల్ ఎంపికకు పరీక్షలో ఉత్తీర్ణత కావడంతో గురువారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో కుర్వ అరుణను అభినందించారు. అదేవిధంగా అజిలాపూర్ గ్రామానికి చెందిన బోయ మమత కానిస్టేబల్ ఉద్యోగానికి ఎంపికైంది. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆమెను అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి పాల్గొన్నారు.



బోయ మమత

### రాజాపూర్‌లో..

రాజాపూర్, అక్టోబర్ 5 : మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు నర్సింహులు, పద్మమ్మ దంపతులు రెండో కుమార్ కల్యాణ్ బుధవారం తెలంగాణ ప్రభుత్వం పోలీస్ రాత పరీక్షల తుది ఫలితాల విడుదలలో కల్యాణ్ పోలీస్ కానిస్టేబుల్ ఎంపికైనాడు. గురువారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ మహేశ్వరి, మహిపాల్‌రెడ్డి, కల్యాణ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

### మహబూబ్‌నగర్‌లో..

మహబూబ్‌నగర్/పాలమూరు, అక్టోబర్ 5 : జిల్లా కేంద్రంలోని అప్పన్నపల్లికి చెందిన పలువురు అభ్యర్థులు పిట్టల సందీప్, గుమాల శివ, కుమ్మరి సాయికుమార్ ఇటీవల విడుదల చేసిన కానిస్టేబుల్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చి ఉద్యోగాలు సాధించినందుకుగానూ కౌన్సిలర్ రామాంజనేయులు వారికి శాలువా, పూలమాల వేసి ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కానిస్టేబుల్ ఫలితాల్లో జిల్లాలోని ఎస్సీ స్టడీ సర్కిల్‌కు చెందిన 27మంది విద్యార్థులు కానిస్టేబుల్స్ ఉద్యోగాలు సాధించారని జిల్లా డీడీ పాండు, డైరెక్టర్ శ్రీనివాస్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంకిత భావంతో ఉద్యోగం చేస్తూ డిపార్టుమెంట్‌కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అదే విధంగా స్థానిక ఎంవీఎస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు హరివర్ధన్, హరిప్రసాద్, రాజమల్లయ్య, మధుసూదన్, చిన్న వెంకటేశ్, రాజు, రమేశ్, పవన్‌నరేశ్, శ్రీనివాసులు, రమేశ్, నరేశ్, సోహెల్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.


**మహారాజశ్రీ నందికోట్కూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

ఐ.పి.నెం.10/2023

షేక్ హనీఫ్ ...అర్జీదారుడు

ఎదిరి

గోటూరి రామగోపాల్ వగైరాలు ... రెస్పాండెంట్లు

1వ రెస్పాండెంటుకు నోటీసు

అర్జీదారుడు పై నెంబరు ఐ.పి.కేసును గోటూరి రాంగోపాల్ మరియు ఇంకా ఇద్దరిపై పైన పేర్కొన్న కోర్టువారి ఎదుట తనను దివాళాదారునిగా ప్రకటించమని కోరుతూ దివాలా అర్జీ (పిటీషను) దాఖలు చేసినాడు. అందులో 1వ రెస్పాండెంటు అయిన ఈ దిగువ పేర్కొన్న చిరునామా దారుడు కోర్టు వారు పంపిన నోటీసు తీసుకొనకుండా తప్పించుకు తిరుగుతున్నందున కోర్టు వారు ఈ పత్రికా ప్రకటన ద్వారా నోటీసు జారీ చేసినారు. కావున నీవు 19-10-2023వ తేదీన ఉదయం 10-30 గం॥ పై తెల్పిన కోర్టు వారి ఎదుట స్వయంగా కాని వకీలు ద్వారా గాని హాజరై నీకున్న ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేని ఎడల కోర్టు వారు పై నెంబరు కేసును నీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టువారి ఉత్తర్వు మేరకు)

**1వ రెస్పాండెంటు చిరునామా:**

గోటూరి రాంగోపాల్, తండ్రి: జి.లింగమయ్య, ఇంటి నెం.1-7-157/సి, న్యూ గంజ్ బోయిన్‌పల్లి గేటు దగ్గర, కొత్త చెర్వురోడ్, మహబూబ్‌నగర్ టౌన్ & జిల్లా, తెలంగాణ. సెల్:9440656453.

**జె.వెంకటరాముడు**
న్యాయవాది
నందికొట్కూరు
సెల్: 9959415237


# కొత్తగా ఓటర్లు ఓటింగ్‌లో పాల్గొనేలా చూడాలి

- అదనపు కలెక్టర్ మోహన్‌రావు



నాయకులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మోహన్‌రావు

జడ్చర్ల, అక్టోబర్ 5 : కొత్తగా ఓటరు నమోదు చేసుకున్నవారందరు ఓటింగ్‌లో పాల్గొనేలా అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ మోహన్‌రావు రాజకీయ పార్టీల నాయకులకు తెలిపారు. గురువారం జడ్చర్లలోని తాసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ మోహన్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం ఓటరు లిస్టు ఫైనల్ పబ్లికేషన్ వేశామన్నారు. ఓటర్‌లిస్టుపై ఏమైనా అభ్యంతరాలుంటే తెలుపాలని కోరారు. కొత్త ఓటర్లు ఓటింగ్‌లో పాల్గొనేలా వారికి అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా 2023 అక్టోబర్ 1వ తేదీ వరకు 18 సంవత్సరాలు నిండినవారు ఎవరైనా ఓటరుగా నమోదు కాని యెడల వారు ఓటరుగా నమోదును చేసుకోవాలని తెలిపారు. కొత్త ఓటరు లిస్టు ప్రకారం జడ్చర్ల నియోజకవర్గంలో మొత్తం 2,12,395 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుష ఓటర్లు 1,06,922 ఉండగా మహిళ ఓటర్లు 1,05,469, ట్రాన్స్‌జెడర్లు నాలుగురు ఉన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలో మొత్తం 274 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.

### కోడ్గల్ పాఠశాల సందర్శన

జడ్చర్ల మండలంలోని కోడ్గల్ ఉన్నత పాఠశాలను గురువారం అదనపు కలెక్టర్ మోహన్‌రావు సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పోషణ్ ఆహారలోపం లేకుండా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న  సీఎం అల్పాహా ర పథకాన్ని శుక్రవారం కోడ్గల్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. శుక్రవారం ఉదయం 8:30గంటలకు ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. కార్యక్రమాల్లో తాసీల్దార్ శ్రీనివాసులు, ఎంఈవో మంజూలాదేవి, ముడా డైరెక్టర్ ఇంతియాజ్, సర్పంచ్ మమతానవీన్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘుపతి రెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ రాములు, వెంకటయ్య, జగన్, పాల్గొన్నారు.


**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Poori Vijay Kumar S/o P. Krishnaiah, age 53 years, Occ: Business, R/o H.No.C-5-86, Ashok Nagar, Marikal Vil & Mndl., Narayanpet Dist. **Applicant/ Borrower** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

***SCHEDULE OF THE PROPERTY***

Residential open Plot admeasuring 756 Sq. Yrds., out of Sy. No.42/e, situated at Marikal village Shivara of Marikal mandal, Narayanpet Dist., which is bounded as under, **East:** Plot of Suriti Veeranna, **West:** Plot of K. Ramulamma, **North:** Land of S. Venkatanna & S. Balappa, **South:** 15 ft Road.

**MALLIKARJUN** B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు P. Vamshidhar S/o P. Chandrashekar, age 38 years, Occ: Pvt Employee, R/o H.No.6-3-1469-B, NGOs Colony, behind Nagarjuna School, Vanasthalipuram, Hyderabad, KV Ranga Reddy Dist. **Applicant/ Borrower** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.


***SCHEDULE OF THE PROPERTY***

Residential open Plot No.19 admeasuring 148.88 Sq. Yrds., out of DTLP No. 25/2022/HRO/H1, in Sy.No. 85/P, 86/P, 87/P situated at Marikal village shivara of Marikal mandal, Narayanpet Dist., which is bounded as under, **East:** Plot No.40, **West:** 33 Ft Road, **North:** Plot No.18, **South:** Plot No.20

**MALLIKARJUN** B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742


## నేడు తాసీల్దార్, భూసారపరీక్షా కేంద్రాల భవనం ప్రారంభం

జడ్చర్ల, అక్టోబర్ 5 : జడ్చర్ల మండల తాసీల్దార్ కార్యాలయంతోపాటు భూసారపరీక్షా కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించనున్నారు. ఈ కార్యాలయాన్ని దాదాపు రూ.2కోట్లతో నిర్మించారు. అదేవిధంగా మండలంలోని కొండేడులో రూ.22లక్షాలతో నిర్మించిన రైతువేదికను కూడా శుక్రవారం ప్రారంభించనున్నారు. అదేవిధంగా మండలంలోని గొల్లపల్లిలో నిర్మించిన సీసీరోడ్లు, డ్రైనేజీలను ప్రారంభించనున్నారు. కోడ్గల్‌లో ఉన్నత పాఠశాల విద్యార్థులకు ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభిస్తారు. అనంతరం గ్రామంలో బతుకమ్మచీరలను పంపిణీ చేయడంతోపాటు క్రీడాకారులకు క్రీడాసామగ్రిని అందజేయనున్నారు.



నూతన రెవెన్యూ, భూసారపరీక్షా కేంద్రాలు


**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో॥ + వ॥ + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

NT-310380-AII

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
*For Advertisement Enquiry*
*Please Contact...*
9182777641
9182777654
9182777794